బొజ్జ గణపయ్యా.. సెలవిక

- వేలంలో లడ్డూలకు భారీ ధర
- అందంగా అలకరించిన రథాలపై వినాయక విగ్రహాల ఊరేగింపు

హుజూరాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవ కమిటీ వేదిక ఏర్పాటు చేశారు. మండపాల కమిటీ బాధ్యులకు మోమెంటోలు అందజేసి శాలువాతో సత్కారించారు. రాష్ట్ర ప్రభుత్వం పండుగలకు ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వేదికను ప్రారంభించిన తర్వాత మాట్లాడారు. పట్టణ శివారులోని కొత్తపల్లి గ్రామం ఎస్సారెస్పీ కెనాల్ వద్ద బుధవారం నిమజ్జనోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఏసీపీ జీవన్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐలు రమేశ్, కిషోర్ బందోబస్తు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక, వైస్ చైర్ పర్సన్ నిర్మల, తహసీల్దార్ విజయ్‌కుమార్, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చొప్పదండి: మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ శాంతికుమార్ నవోదయ సమీపంలోని కాకతీయ కాలువలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మానకొండూర్: మానకొండూరు చెరువు వద్ద నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగింది. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జీవీ రామక్రిష్ణా రావు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరీంనగర్ నగరపాలక, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్ శాఖ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ, ఫిషరీస్, ఫైర్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు. సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. జెడ్పీటీసీ శేఖర్ గౌడ్ సర్పంచ్ పృథ్వీరాజ్, నాయకులు, పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని అన్ని మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీహోమ్స్‌కాలనీలో మహిళలు, చిన్నారులు డ్యాన్సులు, కేరింతలతో స్వామికి ఘనంగా వీడ్కోలు పలికారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని వినాయక మండపాలను కౌశిక్‌రెడ్డి సందర్శించి నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మండపాల నిర్వాహకులకు రూ.వేల చొప్పున విరాళం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపెల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధి, మండలంలో నిమజ్జనం వేడుకలు భక్తి శ్రద్ధలతో జరపుకున్నారు. మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు వద్ద మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కమిషనర్ బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణ సీఐ రమేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఫైర్, విద్యుత్ సిబ్బంది సేవలు అందించారు. పట్టణంలోని మేదరివాడ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని లడ్డూను రూ.52,116 దేవునూరి కుమారస్వామి , మోత్కులగూడెం అంబేద్కర్ సెంటర్‌లోని మారుతి ఉత్సవ కమిటీ లడ్డూను రూ.22,316 ఏబూషి శ్రీకాంత్ వేలం పాటలో దక్కించుకున్నారు.

వీణవంక: మండల కేంద్రంలోని పలువార్డుల్లో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి షాలినీరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఒక్కో మండపానికి రూ.ఐదువేల చొప్పున విరాళం అందించారు. సర్పంచ్ నీల కుమార్, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత, ఉపసర్పంచ్ ఓరెం భానుచందర్, తాళ్లపల్లి మహేందర్, నీల మొండయ్య, వెంకరమణ, రాయిశెట్టి సంపత్, రాయిశెట్టి శ్రీనివాస్, లింగయ్య, నీల పున్నం చందర్ ఉన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండల వ్యాప్తంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో అందంగా అలకరించిన రథాలపై గణనాథులను వీధుల గుండా తిప్పుతూ చెరువుల్లో నిమజ్జనం చేశారు.

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తిలో యువసేన యూత్ ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలు నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, ఆటపాటలతో నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించి సంగోజీపేట చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. హుస్నాబాద్‌కు చెందిన కొమ్మెర వనజశ్రీనివాస్‌రెడ్డి రూ.50,116 లడ్డూ సొంతం చేసుకున్నారు. సర్పంచ్ స్వరూప, ఉపసర్పంచ్ సతీష్, వార్డు సభ్యులు విష్ణమాచారి, శ్రీను, పుల్లయ్య, విగ్రహదాత లావాణ్యశ్రీనివాస్‌రెడ్డి, యూత్ కార్యదర్శి సంపత్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, భరత్, సంతోష్, సాయి, శ్రీధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణేశ్ నిమజ్జనం నిర్వహించారు. మండపాల్లోని కలశం, లడ్డూల వేలం నిర్వహించారు. ఊరేగింపుగా విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

గన్నేరువరం: మండలంలోని ఆయా గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించారు. ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయంలోని లడ్డూను రూ.21 వేలకు ఆలయ ప్రధాన అర్చకులు నాగసాయిశర్మ, కలశంనురూ. రూ.11వేలకు బద్దం రమణారెడ్డి దక్కించున్నారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, చైర్మన్ చంద్రారెడ్డి డైరెక్టర్లు మల్లారెడ్డి, చంద్రయ్య, లక్ష్మణ్, ఎల్లయ్య, నాగయ్య, చొక్కయ్య, దుర్గయ్య, తిరుపతిరెడ్డి, లచ్చిరెడ్డి, రవీందర్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. జంగపల్లి గ్రామం జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలోని లడ్డూను కర్ర రవీందర్‌రెడ్డిపుష్పలత దంపతులు రూ. 46,016 దక్కించుకున్నారు.

గంగాధర: మండలంలోని వినాయకుల లడ్డూల వేలంకు విశేష స్పందన లభించింది. పిట్టలపల్లిలో వట్టిపల్లి మధు రూ.3116, పలుమారివాడలో కొమురయ్య, రాజమల్లు లడ్డూ, కలశాన్ని రూ.14,116, గుండవేనివాడలో సందెవేణి సతీష్ రూ.13,116, పోచమ్మవాడలో సంకటి అనిల్ రూ.12,116, గట్టుభూత్కూర్‌లో హైస్కూల్ వద్ద లడ్డూను కొక్కుల శ్రీకాంత్ రూ.8116, మరోచోట కంకణాల లింగారెడ్డి రూ.8,300, గర్శకుర్తి సాయిబాబా ఆలయంలో రామిడి శ్రీనివాస్ రూ.23,016, చిన్నఆచంపల్లి హనుమాన్ దేవాలయంలోని లడ్డూను రేగుల నరసయ్య రూ.9,116, వెంకటాయిపల్లిలో వివిధ మండపాల లడ్డూలను వేముల శ్రీధర్‌మమత రూ.6,666, బండ మనోజ్‌చైత్ర రూ.7,100, బత్తిని అశోక్ రూ.2,100 కైవసం చేసుకున్నారు.


హుజూరాబాద్‌లో గణనాథుడి శోభాయాత్రలో మహిళల కోలాటం


జమ్మికుంట: నిమజ్జనం చేస్తున్న చైర్మన్, సిబ్బంది


జమ్మికుంట: నిమజ్జనానికి తరలుతున్న విఘ్నేశ్వరుడు


తిమ్మాపూర్‌లో వినాయకుడికి వీడ్కోలు


చొప్పదండి: నిమజ్జనం ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ నీరజ


వీణవంక: పూజల్లో ఎమ్మెల్సీ సతీమణి షాలినిరెడ్డి


హుజూరాబాద్: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి


నిమజ్జన కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి


తిమ్మాపూర్: మహిళలు, చిన్నారుల డ్యాన్స్‌లు


గన్నేరువరం: లడ్డూతో కర్ర రవీందర్‌రెడ్డి పుష్పలత


ఇందుర్తిలో లడ్డూ సొంతం చేసుకున్న వనజాశ్రీనివాస్‌రెడ్డి


మానకొండూర్: అన్నారంలో వినాయక నిమజ్జన వేడుకలు

క్లుప్తంగా

మానకొండూర్ ఎమ్మెల్యే టికెట్ ఇప్పించాలని వినతి


ఎంపీకి వినతిపత్రం ఇస్తున్న గడ్డం నాగరాజు

మానకొండూర్: మానకొండూర్ బీజేపీ అసెంబ్లీ టికెట్ ఇప్పించాలని మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు బుధవారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మానకొండూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్నానని, పార్టీ కార్యక్రమాలు ముందుకు తీసుకుకెళ్లాలని తెలిపారు. నియోజకవర్గంలో నిరుపేదలకు బియ్యం పంపిణీతో పాటు పేద యువతుల వివాహానికి పుస్తెమెట్టెలు అందజేయడంతోపాటు, యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేస్తున్నానని పేర్కొన్నారు. గ్రామాల్లోని దేవాలయాలకు విరాళం అందజేసినట్లు తెలిపారు. విధేయతతో పనిచేస్తున్న తనకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించాలని కోరారు. వెంట రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్‌వర్మ, ఎన్నం ప్రకాశ్, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బాసబోయిన ప్రదీప్‌యాదవ్, అభి, అనిల్ ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు


పరీక్షలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రామడుగు: గోపాల్‌రావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని బస్టాండ్ వద్ద ప్రజలకు బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కర్ర ప్రభాకర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మోర భద్రేశం, గోలి మధుసూదన్‌రెడ్డి, కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటరమణ, రాజిరెడ్డి, మల్లేశం, రాజిరెడ్డి, మోహన్ పలువురు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జయంతి

రామడుగు: మండల కేంద్రంలో బుధవారం భగత్‌సింగ్ జయంతిని సీపీఐ రామడుగు మండల నాయకులు గంటి రాజేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మునీందర్, పవన్‌చందన్, అజయ్, పలువురు పాల్గొన్నారు.

రసాభాసగా ‘సహకార’ సమావేశం


సైదాపూర్: ఖాళీగా కుర్చీలు


శంకరపట్నం: సమావేశంలో సభ్యుల వాగ్వాదం

శంకరపట్నం: మండలంలోని గద్దపాక సహకార సంఘ సమావేశం రసాభాసగా జరిగింది. రాజాపూర్‌లో బుధవారం నిర్వహించిన సంఘం మహాసభ సమావేశంలో సీఈఓ శ్రీనివాస్ నివేదిక చదివి వినిపించారు. ప్రభుత్వం పంట రుణాలు మాఫీ చేసిందని ప్రకటించినా రుణాలు మాఫీ కాలేదని రైతులు సీఈఓతో వాగ్వాదానికి దిగారు. యాసంగి పంట కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మిల్లర్లు కోతలు విధించారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలకు తూర్పారబట్టిన ధాన్యం తీసుకురావాలని చైర్మన్ తిరుపతిరెడ్డి తెలిపారు. ఈసమావేశంలో వైస్‌ఎంపీపి రమేశ్, రైతులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సైదాపూర్: వెన్కెపల్లి విశాల సహకార సంఘం అర్ధ వార్షిక సభ చైర్మన్, ఏడుగురు పాలకవర్గం సభ్యులతో సంఘం సభ్యులు లేకుండానే మమ అనిపించారు. చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, మొత్తం 13 పాలకవర్గం సభ్యులకు ఏడుగురు మాత్రమే హాజరయ్యారు. సంఘం పరిధిలో 21 గ్రామాల్లో 5,185 సభ్యులకుగాను నలుగురితో సభ ప్రారంభించారు. ఖాళీ కుర్చీలతో సభ దర్శనమిచ్చింది. సహకార సంఘంలో 876 మందికి రుణమాఫీ జరిగిందని చైర్మన్ పేర్కొన్నారు. సభలో వైస్ చైర్మన్ కిషన్‌రావు, డైరెక్టర్లు రాజు, మహిపాల్‌రెడ్డి, రవి, జమున, తిరుపతిరెడ్డి, లక్ష్మి, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



హుజూరాబాద్‌రూరల్: మండలంలోని జూపాక గ్రామంలో బుధవారం మెయిన్ రోడ్డు నుంచి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు సీసీరోడ్డు పనులను జాతర ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ కేతిరి రాజిరెడ్డి, మాజీ చైర్మన్ రూపిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. సీసీరోడ్డు నిర్మాణం కోసం ఎస్‌డీఎఫ్ నుంచి రూ.ఐదులక్షలు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి మంజూరు చేయించగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కంకణాల వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తోట రాజకుమార్, గుగ్గిళ్లఅంకుశ్, మాజీ సర్పంచులు ఇల్లందుల స్వరూప శ్రీనివాస్, చేపూరి ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటేశ్, తాళ్లపల్లి రాజమౌళి, పంజాల బుచ్చయ్య, రూపిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి ఐలయ్య, సుంకరి మోహన్‌రెడ్డి, గుర్రం రవి, ఇల్లందుల చిన్న కొమురయ్య, నీలం రాజకుమార్, గురుకుంట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మీ సేవా ఎదుట జనం బారులు

శంకరపట్నం: మండల కేంద్రంలో మీ సేవా ముందు బుధవారం ప్రజలు పడిగాపులు కాశారు. రేషన్ సరుకులు తీసుకునేందుకు కుటుంబ సభ్యులందరూ ఈకేవైసీ చేసుకోవాలని బుధవారం ఆఖరి రోజంటూ సోషల్ మీడియాలో ప్రచారమైంది. దీంతో ప్రజలు అధిక సంఖ్యలో మీ సేవ కేంద్రానికి తరలివచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రజలకు నచ్చజెప్పారు. రెవెన్యూ అధికారులకు సంప్రదించగా ఈకేవైసీకి చివరి తేదీ లేదని, తప్పుడు ప్రచారం నమ్మొద్దని అధికారులు చెప్పడంతో ప్రజలు వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈకేవైసీ లేకుండానే రేషన్ సరుకులు తీసుకోవచ్చని అధికారులు తెలపడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఇల్లందకుంట: పోషణ మాసం సందర్భంగా మండలంలోని శ్రీరాములపేట కేజీబీవీలో రక్తహీనత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయుష్‌డాక్టర్ రవికుమార్, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ఎ.ప్రశాంతి హాజరై మాట్లాడారు. ఆరోగ్యంగా ఉండాలంటే మిల్లెట్స్, పండ్లు, ఆకుకూరలు ఎక్కువ మొత్తంలో ఆహారంగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పోషణ మాసం ప్రాముఖ్యతను గుర్చి వివరించారు. ఈకార్యక్రమంలో ఏసీడీపీఓ మణెమ్మ, సూపర్‌వైజర్ రమాదేవి, పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.

‘మానకొండూర్‌లో అభివృద్ధి శూన్యం’


మాట్లాడుతున్న నందగిరి రవీంద్ర చారి

మానకొండూర్: మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా గ్రామాలను అభివృద్ధి చేయలేదని, బీసీబంధు, దళితబంధు, కుల సంఘాల భవనాలు అంటూ ప్రొసీడింగ్ కాపీలు ఇస్తూ ప్రజలను మభ్య పెడుతున్నాడని ఆరోపించారు. దత్తత గ్రామాలు కూడా అభివృద్ధి చెందలేదని, నియోజకవర్గంలో ఎమ్మెల్యేను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. సమావేశంలో నాయకులు తాళ్లపల్లి సంపత్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ వాల అంజత్‌రావు, మీస సత్యనారాయణ, చలిగంటి సంపత్, రామిడి తిర్మల్ రెడ్డి, రామిడి తిరుపతి, గట్టు శ్రీధర్, గసిగంటి సంపత్, ముక్కెర సతీష్, కనకం అశోక్, జిల్లెల చంద్రయ్య, ఆకునూరి మల్లయ్య పాల్గొన్నారు.

నియామకం

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నికేశ్



గన్నేరువరం: బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా గన్నేరువరంకు చెందిన తిప్పర్తి నికేశ్ నియామకమయ్యారు. ఈమేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎంపీ బండి సంజయ్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, దుర్శెట్టి సంపత్‌కు నికేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడిగా కాడె శంకర్


నియామకపత్రం అందుకుంటున్న శంకర్

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాడె శంకర్‌ను కరీంనగర్ జిల్లా జాతీయ మాలమహానాడు అధ్యక్షుడిగా నియమిస్తూ బుధవారం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి సుధాకర్, బైరీ రమేశ్ నియామకపత్రం అందజేశారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన ఎలుక ఆంజనేయులును జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూడ కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా మేడి అంజయ్య, ప్రచార కార్యదర్శిగా తాళ్ల వెంకటేశ్, పొలిట్‌బ్యూరో సభ్యులుగా దామెర సత్యం, వెన్న రాజు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా అజయ్

వీణవంక: ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన కాటిపల్లి అజయ్ నియామకమయ్యారు. ఈసందర్భంగా అజయ్ మాట్లాడుతూ... నియామకానికి కృషి చేసిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌కు, సహకరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు కర్ర భగవాన్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అనిల్, ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, విద్యార్థుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉద్యమిస్తానని పేర్కొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి


జమ్మికుంట: నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం స్థానిక చేనేత సంఘం వద్ద పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు రాజీలేకుండా పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. సంఘం అధ్యక్షుడు ఉపేందర్, ఉపాధ్యక్షుడు యాదగిరి, మేనేజర్ వైకుంఠం, డైరెక్టర్లు , తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట పద్మశాలీ సంఘం భవనంలో జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు మాట్లాడుతూ... నేటి యువతరానికి కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆదర్శమన్నారు. జిల్లా పద్మశాలీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు కమలాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగయ్య, నాయకులు, పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. నాయకులు గుణసాగర్, శ్రీనివాస్, రమేష్, పరమేశ్, బండి మల్లేశ్, రంజిత్ పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలోని చేనేత భవన్‌లో జయంతి నిర్వహించారు. పట్టణ పద్మశాలీ సంఘం సభ్యులు దండె రాజయ్య, ఇప్పనపల్లి విజయలక్ష్మి, మహేశుని మల్లేశం, ఎన్నం మునిందర్, దూస రాము, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ శాంతికుమార్ ఆధ్వర్యంలో, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మచ్చ రమేశ్ ఆర్నకొండలో, పద్మశాలీ జాగృతి నాయకుడు కొండ గంగయ్య ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

సైదాపూర్: కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సైదాపూర్‌లో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాంపూర్ చేనేత సహకార సంఘం కార్యాలయ ఆవరణలో బీఎస్పీ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు సదానందం, రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య, నార్త్ జోన్ మహిళా కన్వీనర్ శిరీష, జిల్లా ఇన్‌చార్జి రవీందర్, జిల్లా కార్యదర్శులు, బీఎస్పీ సీనియర్ నాయకులు రామ్ రాజేశ్వర్, సంఘం నాయకులు పాల్గొన్నారు

చిగురుమామిడి: మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. జెడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్, సంఘం మండలశాఖ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, మండల కార్యదర్శి దశరథం, నాయకులు పాపయ్య, కిషన్, కొమురయ్య, రాజయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

హుజూరాబాద్: హుజూరాబాద్‌లోని ఓ రైస్‌మిల్లులో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కోలే రవి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు...మంగళవారం సాయంత్రం రైస్‌మిల్లుకు బార్దాన్ తెస్తుండగా వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సైదాపూర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రవి కొన్ని నెలలుగా రైస్‌మిల్లు పనిచేస్తున్నాడు.బుధవారం రైస్‌మిల్ ఆపరేటర్ల యూనియన్ మండల అధ్యక్షుడు ప్రతాప శ్రీనివాస్ రవిని పరామర్శించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

లే అవుట్ లేని ప్లాట్ల అమ్మకంపై చర్యలు తీసుకుంటాం

జమ్మికుంట: లే అవుట్ లేని ప్లాట్ల అమ్మకం, కొనుగోలుపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో హెచ్చరించారు. ఈసందర్భంగా మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామం సర్వే నంబర్ 282లోని నాలుగెకరాల భూమికి మున్సిపల్ నుంచి ఎలాంటి పర్మిషన్ లేదని, ప్లాట్ల అమ్మకాలు సాగిస్తే పురపాలక సంఘం చట్టం 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, కొనుగోలు చేసినవారికి ఎలాంటి నిర్మాణ అనుమతులు ఇవ్వమని, మౌలిక సదుపాయాలు కల్పించమని పేర్కొన్నారు.

హైబ్రిడ్ తాటి మొక్కలు నాటిన సర్పంచ్


మొక్కలు నాటుతున్న సర్పంచ్

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామం ఎల్లమ్మ ఆలయం ఆవరణలో బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పంపించిన 300 హైబ్రిడ్ తాటి మొక్కలను సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్‌రావు, గౌడ సంఘం సభ్యులు నాటారు. రాష్ట్ర స్థాయి గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు రావడంతో గౌడ కులస్తులు సర్పంచ్‌ను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానించారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు వీర్ల సంజీవరావు, ఉపసర్పంచ్ పూదరి వెంకటేశ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.